క్లుప్తంగా

ఇద్దరిపై కేసు నమోదు

బల్మూర్: మండలంలోని లక్ష్మీపల్లి గ్రామానికి చెందిన వ్యక్తిపై ఇద్దరు వ్యక్తులు దాడి చేసి గాయపర్చిన ఘటనలో మంగళవారం కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ బాల్‌రాజు తెలిపారు. గ్రామానికి చెందిన గుండాల గణేష్‌పై పాతక క్షల కారణంగా గ్రామానికి చెందిన లింగ స్వామి, అతని తమ్ముడు రాజు సోమవారం సాయంత్రం కర్రతో దాడి చేశారు. బాధితుడు ఫిర్యాదు మేరకు అన్నదమ్ముళ్లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

7న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

కోడేరు: మండల కేంద్రంలో ఈ నెల 7న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తునట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఉమఅస్త మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. 6వ తరగతి విద్యార్థులకు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, 7వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు ఆన్‌లైన్‌లో హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలని కోరారు.

వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



పెంట్లవెల్లి: మండల కేంద్రంలో మహిళా సమైక్య ఆధ్వర్యంలో మహిళా సంఘం మండల అధ్యక్షురాలు లక్ష్మి మంగళవారం వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరిధాన్యానికి ప్రభుత్వ మద్దతు ధర ఏ రకం రూ.2203లు, బి రకం రూ.2183లు ఇస్తుందని పేర్కొన్నారు. రైతుల ఖాతాలో డబ్బులు జమ అవుతాయని పేర్కొన్నారు. ఆధార్‌కార్డు, అకౌంట్, పాస్‌బుక్ కూడ తీసుకొని రావాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో సీసీ మంతమ్మ, సునీత, భగవంత్, మురళి, రైతులు పాల్గొన్నారు.

పాఠశాలలను సందర్శించిన ఎంపీడీఓ



కల్వకుర్తిరూరల్: మండలంలోని ఎల్లికల్, జంగారెడ్డిపల్లి గ్రామ పంచాయతీలలో ఉన్న పాఠశాలలను మంగళవారం ఎంపీడీఓ వెంకట్‌రాములు సందర్శించారు. ఈ సందర్భంగా జంగారెడ్డిపల్లి పాఠశాలలో విద్యార్థుల విద్యా సామర్థ్యాన్ని పరీక్షించారు. పలు ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు. ఆయా గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరాపై పంచాయతీ కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా నర్సరీలను సందర్శించి పలు సూచనలు చేశారు. అనంతరం గ్రామ పంచాయతీలో రికార్డులను తనిఖీ చేశారు. ఎల్లికల్ అంగన్‌వాడీ కేంద్రంలో విద్యార్థులకు అందించే పోషకాహారాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు అబిజిత్, కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

లీకేజీలను అరికట్టాలి



కోడేరు: మండల కేంద్రంలోని 1వ అంగన్‌వాడీ కేంద్రం ఎదుట మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ కావడంతో తాగునీరు వృథాగా పోతోంది. దాదాపు 15 రోజులు కావొస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రధాన రోడ్డు పక్కల నీరు కలుషితం అవుతోందని దీంతో రోగాల బారిన పడుతున్నామని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మిషన్‌భగీరథ నీటి లీకేజీలకు మరమ్మతు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

వేంకటేశ్వరస్వామి దేవాలయంలో పూజలు

తెలకపల్లి: మండలంలోని పెద్దపల్లి బుగ్గ వేంకటేశ్వరస్వామి పునర్నిర్మాణంలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు దేవాలయ కమిటీ సభ్యులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. 3న పూర్ణాహుతి, 4న హోమంతోపాటు కుంకుమార్చన పూజా కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారి కృపాకటాక్షం పొందాలని కోరారు.

ఉడిమిళ్లలో షార్ట్‌సర్క్యూట్

అమ్రాబాద్: పదర మండలం ఉడిమిళ్లలో మంగళవారం షార్ట్‌సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. గ్రామంలోని రోడ్డు పక్కల చెత్తచెదారం వేశారు. అర్ధరాత్రి విద్యుత్ తీగల నుంచి నిప్పురవ్వలు చెత్తపై పడి మంటలు వచ్చాయి. అప్రమత్తమైన గ్రామస్తులు గ్రామపంచాయతీ ట్యాంకర్ ద్వారా మంటలు ఆర్పి అదుపుచేశారు. దీంతో పెను ప్రమాదం తప్పడంతో గ్రామస్తులు ఊపిరిపీల్చుకున్నారు.



పెద్దకొత్తపల్లిలో



కల్వకుర్తిలో..



బిజినేపల్లిలో..

సర్దార్ పాపన్నకు ఘన నివాళి



కొల్లాపూర్‌లో..



నాగర్‌కర్నూల్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు

నాగర్‌కర్నూల్‌రూరల్: జిల్లా కేంద్రంలో సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ 314వ వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. ఈ గౌడ కులస్తులు పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా మహిళా అధ్యక్షురాలు సోమప్రగతిగౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్ కల్పనభాస్కర్‌గౌడ్, తమటం వెంకటస్వామిగౌడ్, పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలో సర్దార్‌సర్వాయి పాపన్న వర్ధంతిని కౌండిన్య దళం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆ దళం మండల అధ్యక్షుడు ఉదయ్‌గౌడ్ పాపన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి భరత్‌గౌడ్, సాయికుమార్‌గౌడ్, ప్రసాద్‌గౌడ్, సత్యంగౌడ్, సురేందర్‌గౌడ్, ఎల్లగౌడ్, పాల్గొన్నారు.

బిజినేపల్లి: మండల కేంద్రంలో పాపన్నగౌడ్ చిత్రపటానికి మండల గౌడ సంఘం నాయకులు పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా కార్యదర్శి రమణగౌడ్, నాయకులు రమేష్‌గౌడు, రాజేందర్‌గౌడ్, తిరుపతయ్య, అనిల్‌గౌడ్, పాల్గొన్నారు.

కల్వకుర్తిరూరల్: పట్టణంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట సర్దార్‌సర్వాయిపాపన్నగౌడ్‌కు గౌడ సంక్షేమ సంఘం బీసీ సబ్‌ప్లాన్ సాధన కమిటీ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కార్యంగ శ్రీనివాస్‌గౌడ్, సురేందర్‌గౌడ్, రవిగౌడ్, ఆనంద్‌కుమార్, కృష్ణగౌడ్, రాజేందర్, గంగాధర్ పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: మండల కేంద్రంలోని తిలక్‌నగర్ కాలనీలో జిల్లా గౌడ సంఘం మహిళా ప్రచార కార్యదర్శి శశికళ ఆధ్వర్యంలో సర్దార్‌పాపన్నగౌడ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జమీందారు అరాచకాలను, దౌర్జన్యాలను ఎదిరించిన గొప్ప పోరాట యోధుడు పాపన్నగౌడ్ అని కొనియాడారు.

వెల్దండ: మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో మంగళవారం సర్దార్ పాపన్నగౌడ్ వర్ధంతి వేడుకలను గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. గౌడ సంఘం మండల అధ్యక్షుడు మట్ట వెంకటయ్యగౌడ్ , మధన్‌గౌడ్, విష్ణుగౌడ్, ఆంజనేయులుగౌడ్, తదితరులు ఉన్నారు.

కొల్లాపూర్: పట్టణంలో ఎస్‌ఎల్‌వీఆర్‌డీ సంస్థ ఆధ్వర్యంలో పాపన్నగౌడ్ వర్ధంతిని నిర్వహించారు. బహుజన ఐక్యవేదిక జిల్లా నాయకులు కట్టా శ్రీనివాస్‌ముదిరాజ్, నాయకులు మాచర్ల మధుసూదన్‌గౌడ్, చంద్రయ్యయాదవ్, ఆదివసంతకుమార్, పుట్టపాగ రాము, తిరుపతినాయక్, నారాయణ, ధర్మయ్య తదితరులున్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన



కూలీలతో మాట్లాడుతున్న ఎంపీడీఓ లక్ష్మణ్‌రావు

ఉప్పునుంతల: మండలంలోని ఉప్పునుంతల–గట్టుకాడిపల్లి రోడ్డు పక్కన కూలీలు చేస్తున్న నీటి నిల్వ గుంట పనులను ఎంపీడీఓ లక్ష్మణ్‌రావు పరిశీలించారు. పనుల వద్ద ఉన్న కూలీల మస్టర్లను ఆయన తనిఖీ చేశారు. కూలీలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కూలీల సంఖ్యను పెంచాలని ఫీల్డ్ అసిస్టెంట్ మల్లయ్యకు సూచించారు. ఎండ తీవ్రగా కారణంగా పనులు త్వరగా ముగించాలని కోరారు. అనంతరం కాంసానిపల్లి గ్రామ నర్సరీని సందర్శించి నిర్వాహకులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు.

వెల్దండ: మండలంలోని బొల్లంపల్లి, బండోనిపల్లి, అంకమోని కుంట గ్రామాల్లో ఉపాధి హామీ పనులను మంగళవారం ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ఏప్రిల్ నుంచి వేసవి కూలీ వర్తిస్తుందన్నారు. వేసవిలో కూలీలకు ప్రభుత్వం రూ.275 నుంచి రూ.300 కూలి చెల్లిస్తుందన్నారు. వ్యవసాయ కూలీలు, రైతులు ఉపాధి హామీ పథకం పనులకు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వలసల నివారణకోసం కృషి చేస్తున్నామన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఏపీఓ ఈశ్వర్, ఈసీ దేవేందర్, టీఏలు రాజ్‌కుమార్, సత్యనారాయణ, లింగం, శివలీల, ఫీల్డ్‌అసిస్టెంట్లు తదితరులు ఉన్నారు.

బాల్యవివాహాలపై అవగాహన



అవగాహన కలిపిస్తున్న విద్యార్థులు

తెలకపల్లి: మండలంలోని చిన్నముద్దునూర్‌లో మూడోరోజు మంగళవారం నాగర్‌కర్నూల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్స్ విద్యార్థుల ఎన్ఎస్ఎస్ క్యాంపు శిబిరం కొనసాగింది. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ఇంటింటికి బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. యోగా, ధ్యానం చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉండొచ్చన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డా రామకృష్ణారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

పడకేసిన ప్రత్యేక పాలన



ప్రధాన రోడ్డు వెంబడి పారుతున్న మురుగు

తాడూరు: పంచాయతీలలో ప్రత్యేక పాలన పడకేసింది. సర్పంచ్ పదవీకాలం ముగియడంతో ప్రభుత్వం ప్రత్యేకాధికారులను నియమించింది. అప్పటి నుంచి వారి పర్యవేక్షణలో పాలన కొనసాగాలి. కాని పరిపాలన అస్తవ్యస్తంగా తయారైంది. అధికారులు గ్రామాల వైపు వెళ్లకపోవడంతో కార్యదర్శులు ఆడిందేఆట పాడిదేపాట అన్న చందంగా మారింది. పల్లెప్రగతిలో భాగంగా ప్రతి గ్రామానికి పంచాయతీ కార్యదర్శులు ఉదయం 8గంటకే చేరుకోవాలి. నిబంధనలు విరుద్ధంగా అధికారులు వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. చాలా మంది పంచాయతీ కార్యదర్శులు రెండు రోజులకోసారి గ్రామాలకు వెళ్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ప్రతిరోజు పల్లెప్రకృతివనం, నర్సరీ, గ్రామపంచాయతీ, శ్మశాన వాటికతోపాటు, మురుగునీరు, రోడ్డు ఉన్న చోటకు వెళ్లే లైవ్‌లో లొకేషన్‌లో డీఎస్‌ఆర్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉన్నా అవేవి పట్టించుకోవడం లేదు. పంచాయతీలలో కార్యదర్శి వద్ద ఉండాల్సిన యాప్ కారోబార్ అప్పగిస్తున్నట్లు సమాచారం. వారే ఫొటోలు తీసి అప్‌లోడ్‌చేస్తున్నారని విమర్శలు ఉన్నాయి.

24 గ్రామ పంచాయతీలలో ..

మండలంలో మొత్తం 24 గ్రామపంచాయతీలు ఉన్నాయి. జనవరి 2వ తేదీ వరకు సర్పంచ్‌ల పాలన కొనసాగింది. దీంతో గ్రామాల్లో ప్రత్యేక అధికారులను ప్రభుత్వం నియమించింది. మండలంలో 24 పంచాయతీలకు ఎంపీడీఓ, తహసీల్దార్, ఎంపీఓ, పంచాయతీరాజు ఏఈ, వ్యవసాయ అధికారి ఆయా స్థాయిల నుంచి వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులను పంచాయతీలకు ప్రత్యేకాధికారులుగా నియమించారు. దీంతో ఫిబ్రవరి 15వ తేదీన బాధ్యతలు స్వీకరించారు. గ్రామాల్లో వేసవికాలంగా తాగునీటి ఎద్దడి ఉన్నా పట్టించుకోవడం లేదు.

అధికారులు రావడం లేదు



గ్రామాలకు అధికారులు రావడం లేదు. సమస్యలు పట్టించుకోకపోవడంతో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా తయారైంది. మొక్కుబడిగా పనులను పరిశీలిస్తున్నారు. కాని సమస్య పరిష్కారానికి కృషి చేయడం లేదు. ప్రజలకు అందుబాటులో ఉండడం లేదు. గ్రామాల అభివృద్ధి కుంటుపడుతోంది.

– ఏ కాశన్న కేవీపీఎస్, జిల్లా అధ్యక్షుడు

సమస్యలు పరిష్కరిస్తాం

గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తాం. పంచాయతీ కార్యదర్శుల ద్వార సమాచారం తెలుసుకుంటున్నాం. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తాం. విద్యుత్, పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం.

– లక్ష్మణ్‌నాయక్, ఎంపీఓ తాడూరు

ఆర్ఎస్పీకి సన్మానం

కల్వకుర్తిరూరల్: భారత రాష్ట్ర సమితి నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను కల్వకుర్తి మండల యూత్ అధ్యక్షుడు కిశోర్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని ఆర్ఎస్పీ నివాసంలో సన్మానించారు.

కరపత్రాలు ఆవిష్కరణ



కల్వకుర్తిరూరల్: పట్టణంలోని సుభాష్‌నగర్‌లో మంగళవారం మాలమహానాడు ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ కరపత్రాలను ఆవిష్కరించారు. మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు రావుల శ్రీనివాస్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కందుకూరి రఘునీస్, జగపతి తదితరులు పాల్గొన్నారు.

ఈదమ్మతల్లికి పూజలు



చారకొండ: మండలంలోని చంద్రాయన్‌పల్లి కాలనీలో మంగళవారం వడ్డెకులస్తుల ఆరాధ్యదైవం ఈదమ్మ తల్లి బోనాల పండుగను నిర్వహించారు. మహిళలు బోనాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. బీజేపీ రాష్ట్ర నాయకుడు ఆచారి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. డెరంగుల లక్ష్మయ్య, కృష్ణయ్య, అల్లాజి, చిన్న వెంకటయ్య, అడ్వకేట్ శేఖర్, శ్రీను ,బిజెపి నాయకులు గజ్జె వెంకటయ్య, రామకృష్ణ, తదితరులు ఉన్నారు.

పోస్టర్ విడుదల

నాగర్‌కర్నూల్: ఏబీవీపీ ఆధ్వర్యంలో ఈనెల 20, 21 తేదీలలో ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించనున్న రాష్ట్రీయ కళామంచ్ సింగిడిని విజయవంతం చేద్దామని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివశంకర్ గౌడ్ కోరారు. మంగళవారం మంగళవారం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కళాశాలలో దీనికి సంబంధించిన వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యక్షుడు వినోద్, దిలీప్, అభిలాష్, నర్సింహ, కార్యదర్శి సుజాత, సునీత, పుష్ప, శివరంజలి, సాయికృష్ణ, కార్తీక్, అశోక్, అక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

కొల్లాపూర్: పట్టణంలోని వివిధ వార్డుల్లో వేర్వేరు కారణాలతో మృతిచెందిన సీహెచ్ కృష్ణమూర్తి, బోయ బక్కనర్సింహ్మ కుటుంబాలను మంత్రి జూపల్లి కృష్ణారావు మంగళవారం పరామర్శించారు. మృతదేహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతుల కుటుంబాలను ఆదుకుంటానని భరోసా ఇచ్చారు. మంత్రి వెంట కౌన్సిలర్ డాక్టర్ బరిగెల రాముడుయాదవ్, నాయకులు వేణుగోపాల్‌యాదవ్, రెడ్డి సత్యం, ఎల్లగౌడ్, బరిగెల సత్యనారాయణ, అన్వర్‌పాష, సన్నీ, కురుమయ్య, జగదీష్, నర్సింహ్మ, నజీర్‌బాబా, ఖాద్రీ, సాయికుమార్‌యాదవ్ తదితరులున్నారు.

వెంటనే విధుల్లోకి తీసుకోవాలి



ఆర్డీఓకు వినతిపత్రం అందిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

కొల్లాపూర్: అక్రమంగా విధుల నుంచి తొలగించిన చింతలపల్లి గ్రామ అంగన్‌వాడీ టీచర్లు భారతి, సుగుణలను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని తెలంగాణ మాదిగ దండోరా జిల్లా అధ్యక్షుడు దేవని కుమార్ మాదిగ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే వారిపై తప్పుడు ఆరోపణల కారణంగా విధుల నుంచి తొలగించారన్నారు. ఐసీడీఎస్ సీడీపీఓ అధికారిణిలా కాకుండా రాజకీయ నాయకురాలిగా వ్యవహరించడం సరి కాదన్నారు. సమావేశంలో కురుమయ్య, శీలం వెంకటేష్‌లు ఉన్నారు.

కల్వకుర్తి: అంగన్‌వాడీ టీచర్లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం కల్వకుర్తి ఆర్డీఓ శ్రీనునాయక్‌కు వినతిపత్రం అందజేశారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, జయమ్మ, అలివేల, సుజాత, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

తాగునీటికి తప్పని తిప్పలు



నీటిని పట్టుకునేందుకు పోటీపడుతున్న మహిళలు

తాడూరు: మండల కేంద్రంలోని 2, 3, 4 వార్డులలో తాగునీటి సరఫరా అసవ్యస్తంగా మారింది. రెండో వార్డులో ఐదు రోజుల నుంచి తాగునీరు సరఫరా చేయకపోవడంతో ఆయా వార్డు ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. నీరు పుష్కలంగా ఉన్నప్పటికి నిర్వహణ లోపం కారణంగా గ్రామస్థాయి అధికారుల నిర్లక్ష్య వైఖరితోనే నీటి సమస్య తలెత్తిందని గ్రామస్తులు ఆరోపించారు. ప్రత్యేక పాలనలో అధికారులు ఏమాత్రం సమస్యలు పట్టించుకోకుండ కార్యాలయాలకే పరిమితం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండాలని తాగునీటి సమస్య పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ



చారకొండలో వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్‌ఐ

ఉప్పునుంతల: పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని మండలంలో పోలీసులు వాహన తనిఖీలు ముమ్మరం చేశారు. మంగళవారం ఉప్పునుంతల–డిండి చింతపల్లి రోడ్డుపై ఎస్‌ఐ లెనిన్ వాహనాలను తనిఖీ చేశారు. తనిఖీల్లో ఒక వ్యక్తి రూ. 53 వేలతో పట్టుబడ్డాడని పేర్కొన్నారు.

చారకొండ: మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై అంతర్ జిల్లాల చెక్ పోస్టు వద్ద వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేపట్టారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున వాహనాల తనిఖీ చేపడుతున్నామని ఎస్‌ఐ రాజశేఖర్ తెలిపారు. రూ.50 వేలకు మించి నగదును తీసుకెళ్తె జప్తు చేస్తామన్నారు. తనిఖీలో పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా



కల్వకుర్తిలో బాధితుడిని పరామర్శిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

కల్వకుర్తిరూరల్: ఆపదలో ఉన్న కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటానని ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ నాయకుడు సుంకిరెడ్డిరాఘవేందర్‌రెడ్డి భరోసా ఇచ్చారు. మంగళవారం మండలంలోని పంజుగూల గ్రామానికి చెందిన కార్యకర్త రమేష్ కొద్ది రోజుల కిందట రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స అనంతరం ఇంటికి వచ్చాడు. ఈమేరకు బాధితుడిని రాఘవేందర్‌రెడ్డి పరామర్శించాడు. మండలంలోని గుండూరులో మాజీ సర్పంచ్ వెంకటయ్య అనారోగ్యంతో బాధపడుతుండటంతో పరామర్శించి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సుంకిరెడ్డివరప్రసాద్‌రెడ్డి, గోవింద్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అనీల్‌గౌడ్, శ్రీరాములు, నరేందర్‌గౌడ్, బాలరాజు, శ్రీనివాస్‌రెడ్డి, గణేష్, శ్రీనునాయక్ తదితరులు ఉన్నారు.

వెల్దండ: మండలంలోని రాఘయపల్లిలో ఇటీవల మెండే మల్లేష్ అనారోగ్యంతో మృతి చెందాడు. గాన్‌గట్టుతండాలో రోడ్డు ప్రమాదంలో అవినాష్ గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు రాఘవేందర్‌రెడ్డి మంగళవారం బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సుకింరెడ్డి వరప్రసాద్‌రెడ్డి, ఫౌండేషన్ సభ్యులు రమేష్‌నాయక్, కొండల్‌యాదవ్, మల్లయ్య, అంజి, వినోద్ తదితరులు ఉన్నారు.

వేతనాలు విడుదల చేయాలి



మాట్లాడుతున్న నాగపూర్ మధు

నాగర్‌కర్నూల్‌రూరల్: ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ల వేతనాలు వెంటనే విడుదల చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు నాగపూర్ మధు డిమాండ్ చేశారు. మంగళవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండలంలోని నల్లవల్లి గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి పనులను సందర్శించి ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నాలుగు నెలలుగా వేతనాలు లేకపోవడంతో ఫీల్డ్ అసిస్టెంట్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అశోక్, రాములు, ఆంజనేయులు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

బోరు డ్రిల్లింగ్‌ను అడ్డుకున్న ఫారెస్ట్ అధికారులు

కొల్లాపూర్ రూరల్: మండలంలోని సోమశిల గ్రామ సమీపంలో తాగునీటి సమస్యను తీర్చడానికి ఆర్‌డబ్ల్యూఎస్ నిధులతో పంచాయతీ అధికారులు పల్లె పకృతి వనంలో వేస్తున్న తాగునీటి బోరు డ్రిల్లింగ్‌ను స్థానిక ఫారెస్టు అధికారులు అడ్డుకున్నారు. ఫారెస్ట్ పరిధిలో బోరు వేయొద్దని సూచించారు. గ్రామస్తులు ఫారెస్టు అధికారులతో వాగ్వివాదానికి దిగారు. అక్కడే కూర్చొని నిరసన తెలిపారు. ఉన్నత అధికారులు స్పందించి బోరు వేయడానికి అనుమతి ఇవ్వాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఏటీఎం మార్చి నగదు డ్రా

నాగర్‌కర్నూల్ క్రైం: ఏటీఎం మార్చి నగదును విత్‌డ్రా చేసిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఎస్‌ఐ గోవర్ధన్ వివరాల ప్రకారం పెద్దముద్దునూరు గ్రామానికి చెందిన వెంకట్‌రెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు బ్యాంకు ఏటీఎం వద్దకు నగదు విత్‌డ్రా కోసం వచ్చాడు. ఏటీఎం నుంచి డ్రా చేసేందుకు రాకపోవడంతో అక్కడే ఉన్న ఉయ్యాలవాడగ్రామానికి చెందిన మోహన్‌ను డబ్బులు డ్రా చేయాలని కోరారు. ఏటీఎం కార్డు పనిచేయడం లేదని వెంకట్‌రెడ్డికి తెలిపాడు. మాయమాటలతో మరో ఏటీఎం కార్డును ఇచ్చి పంపించాడు. కొద్దిసమయం తర్వాత వెంకట్‌రెడ్డికి సంబంధించిన డబ్బులను ఏటీఎం ద్వారా మోహన్ డ్రాచేశాడు. బాధితుడు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ తెలిపారు.

ఆర్థికసాయం అందజేత

పెద్దకొత్తపల్లి: నారాయణపల్లి గ్రామానికి చెందిన బాల్‌చంద్రయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. మంత్రి జూపల్లి కృష్ణారావు రూ.10 వేలు, చెన్నపురావుపల్లి ఎంపీటీసీ రామచంద్రయ్య రూ.2 వేలు గ్రామస్తులకు ఇచ్చారు. ఈ మేరకు బాధిత కుటుంబసభ్యులకు మంగళవారం నగదు అందజేశారు. శ్రీనివాసులు, పరుషరాం, మల్లేష్, రామచందర్ పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ శ్రీ ఇమ్మిడి మల్లేష్ తండ్రి: కీ.శే. ఇమ్మిడి రాములు, వయస్సు 53 సం.లు, వృత్తి: వ్యాపారం, నివాసం: ఇ.నం.3-26/2, తుక్కుగూడ మున్సిపాలిటీ, మహేశ్వరం మండలం, రంగారెడ్డి జిల్లా గారి సూచనల మేరకు ఇచ్చు ప్రకటన.

1) శ్రీమతి నత్తి మల్లమ్మ భర్త: నత్తి పర్వతాలు, 2) శ్రీ మెట్టు మల్లారెడ్డి, తండ్రి: మెట్టు సత్తిరెడ్డి, 3) శ్రీ తుల్లా హరిబాబు గౌడ్, తండ్రి: తుల్లా సత్తయ్య, 4) శ్రీమతి లింగం నాగమణి భర్త: లింగం గణేష్, 5) శ్రీ జబాల్ లాల్, తండ్రి: జగన్నాథ్ మరియు 6) శ్రీమతి మంగ శోభరాణి గారి పేరున ఉన్న దిగువ షెడ్యూల్ ఆస్తిని కొనుటకు నా క్లయింట్ నిర్ణయించుకుని, అడ్వాన్సు ఇవ్వడము జరిగినది. ఇట్టి విక్రయముపై ఎవరికైనా ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల దిగువ అడ్వకేట్ గారికి సంబంధిత రుజువు పత్రములతో ఈ ప్రకటన వెలువడిన వారము రోజులలో తెలియచేయగలరు. లేనియెడల ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ రిజిస్ట్రేషన్ చేయించుకొనగలరు.

షెడ్యూల్ ఆస్తి

నాగర్ కర్నూల్ జిల్లా, వంగూర్ మండలం, ఉమ్మాపూర్ గ్రామములో గల సర్వే నెం. 26EE/1, 27A, 27A/1, 26/E/11 లో గల ఎ.9-20 గుంటలు, సర్వే నెం.26/E (ఎ.0-09 గుంటలు), 27/RU (ఎ.0-22 గుంటలు), 26/A (ఎ.0-10 గుంటలు), 26/AA (ఎ.0-10 గుంటలు), 27/UU (ఎ.0-05 గుంటలు), సర్వే నెం.27/EE (ఎ.0-04 గుంటలు), సర్వే నెం.22/AA (ఎ.2-00 గుంటలు) మరియు సర్వే నెం.27/U (ఎ.0-09 గుంటలు), మొత్తము ఎ.13-35 గుంటల భూమికి హద్దులు: ఉత్తరం: గోవర్ధన్ రెడ్డి (ఎ.50-00 గుంటల భూమి), దక్షిణం: ఉమర్ మియా (ఎ.0-35 గుంటల భూమి), తూర్పు: 30'-0" వెడల్పు రోడ్డు, పడమర: తాళ్ల చెరువు.

బీర్ల రాఘవేంద్ర, అడ్వకేట్
20-15, యూనిటి కాంప్లెక్స్, కందాబాద్ మండలం & మున్సిపాలిటీ, రంగారెడ్డి జిల్లా- 9948886002